## సిఎం రేవంత్‌రెడ్డికి శ్రీవెంకటేశ్వర స్వామి చిత్రపటం బహూకరణ



సిఎంకు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా పర్యటనకు విచ్చేసిన సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని హెలి ప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సిద్దిపేటకు చెందిన సీనియర్ నాయకులు సాకి అనంద్ బుధవారం శ్రీవెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. స్వామి వారి చిత్రపటాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు సాకి అనంద్ తదితరులను సిఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నేతలు

**శివ్వంపేట, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** మెదక్ జిల్లా పర్యటనకు వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శివ్వంపేట మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎంను కోరినట్లు వారు తెలిపారు.





సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న ఎంపి రఘునందన్‌రావు

## మెడికల్ కళాశాలకు రూ. 250 కోట్లు కేటాయించాలి

### -సిఎం రేవంత్‌రెడ్డికి బిజెపి ఎంపి రఘునందన్‌రావు వినతి

**పాపన్నపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:** వైద్యం అందరికి అందే దిశగా మెదక్ మెడికల్ కళాశాలకు 20 ఎకరాల భూమితోపాటు 250 కోట్ల రూపాయలను కేటాయించాలని మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. బుధవారం ఏడుపాయల వనదుర్గ భవానిమాత దర్శనానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతులు అందచేశారు. ఏడుపాయల దేవస్థాన అభివృద్ధికి శాశ్వత నిర్మాణాలకు నిధులు కేటాయించాలని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి వినతిపత్రం అందచేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖతో కలిసి సిఎంకు వినతి పత్రం అందచేశారు. ఏడుపాయల అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందచేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు ప్రశాంత్‌రెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి పత్రాలు అందచేశారు.

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం



సిరేవంత్ రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న టిపిసిసి నాయకులు

**కొల్చారం, డిసెంబరు 25 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఏడుపాయల పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారులో ఏడుపాయలకు వెళ్లే దారిలో మొదటి వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద టీపీసీసీ రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మి రవీందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ముందుగా పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మల్లేశం గౌడ్, దేవన్నగారి శేఖర్, మహేశ్వర్ రెడ్డి, గోవర్ధన్, మాదాపూర్ జనార్ధన్ రెడ్డి, గొండ కృష్ణ, బండి రమేష్, మరెల్లి అనిల్, రవీందర్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మానసిక ధృడత్వం, వ్యక్తిత్వ వికాసానికి శిక్షణ శిబిరాలు దోహదం : లెఫ్టినెంట్ కల్నల్ రమేష్ సారియాల్



మాట్లాడుతున్న లెఫ్టినెంట్ కల్నల్ రమేష్ సారియాల్

**సంగారెడ్డి బ్యూరో డిసెంబరు 25, ప్రభాతవార్త:** మానసిక దృఢత్వం, వ్యక్తిత్వ వికాసానికి, శిక్షణ శిబిరాలు దోహదపడతాయని లెఫ్టినెంట్ కల్నల్ రమేష్ సారియాల్ అన్నారు. సంగారెడ్డి సమీపంలోని ఐఐటీ హైదరాబాద్‌లో సంగారెడ్డి 33 టీ యూనిట్ ఆధ్వర్యంలో సిఏటిసి 8 శిబిరం కొనసాగుతుంది. శిబిరానికి 33 టీయూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ రమేష్ సారియాల్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేడెట్స్ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, దేశసేవ ప్రాధాన్యాన్ని వివరించారు. విద్యార్థులు ఈ శిబిరం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పది రోజుల పాటు జరగనున్న సిబిరామ్‌లో మొత్తం 400 మంది క్యాడేట్లు శిక్షణకు హాజరయ్యారని, ఈ శిబిరంలో పరేడ్, ఫిజికల్ ఫిట్‌నెస్, తుపాకీ వినియోగం, వ్యక్తిత్వ వికాస శిక్షణ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఎఫ్ఐసి, ఎన్‌సిసి ఐఐటి హైదరాబాద్ డాక్టర్ దిగ్విజయ్ పవార్ మాట్లాడుతూ కేడెట్స్‌కి ఇది ఒక ప్రత్యేకమైన అవకాశమని, దేశభక్తి, క్రమశిక్షణ మీద మక్కువ పెంపొందించుకునేందుకు ఇదో మంచి వేదికగా నిలుస్తుందన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి

**సిర్గాపూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖాజాపూర్‌లో కరెంట్ షాక్‌తో రాసోల్ సోపాన్(21) మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి చెందినట్లు తెలుసుకున్న ఎంఆర్‌పిఎస్ డివిజన్ కన్వీనర్ జీవన్ సంఘటన స్థలానికి చేరకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వ్యక్తి మృతి చెందినట్లు ఆరోపించారు. సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించినా తమకేం పట్టనట్లుగా వ్యవహించడంతోనే వ్యక్తి కరెంట్ షాక్‌కు గురయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని లేకుంటే ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో పోరాటం చేయాల్సి వస్తుందని జీవన్ హెచ్చరించారు.

**పండగ పూట గ్రామంలో విషాదం...**

మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన రాసాలం సోపాన్ (21) డిగ్రీలో విద్యను అందుకుంటున్నాడు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు జండా కడుతున్న తరుణంలో కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందటంతో గ్రామంలో విషాయ చాయలు అలుముకున్నాయి. పండగను పసందుగా ఆనందోత్స వాలతో జరుపుకోవాల్సిన తరణంలో కరెంట్ షాక్‌తో యువకుడు మృతి చెందటంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## వనదుర్గా భవానిమాతను దర్శించుకున్న సిఎం

*** వనదుర్గమ్మకు పట్టు వస్త్రాలు అందచేసిన రేవంత్‌రెడ్డి * అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సిఎం**

**సంగారెడ్డి బ్యూరో/పాపన్నపేట,**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఏడుపాయల వనదుర్గా భవానిమాతను దర్శించుకున్నారు. వనదుర్గా అమ్మవారికి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదర్ రాజనర్సింహా, శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖతో కలిసి పట్టువస్త్రాలు అందచేశారు. ఆలయానికి చేరుకున్న సిఎం, మంత్రులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్‌బాబు భాజా భజంత్రీల మధ్య ఘనస్వాగతం పలికారు. సిఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే రోహిత్‌రావు శాలువాతో సత్కరించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని 409.58 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధిపనులకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయానికి విచ్చేసే ప్రధాన రహదారిని రెండు వరుసల రోడ్డుతోపాటు డివైడర్ ఫ్లడ్‌లైట్ల ఏర్పాటుకు 35 కోట్లతోపాటు మెదక్ జిల్లా కేంద్రంలో 5 కోట్లతో నిర్మించే మహిళా శ్రీశక్తి భవన నిర్మాణానికి, గిరిజన తండాలకు రవాణా సౌలభ్యం రోడ్ల నిర్మాణానికి రూ. 52.76 కోట్లతో, 205 కోట్లతో యంగ్ ఇండియా, ఇంటిగ్రేట్ పాఠశాల, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణాలకు 7.4 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు 102 కోట్ల 32 వేల చెక్కును స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి కోసం చెక్కును సిఎం రేవంత్‌రెడ్డికి అందచేశారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్‌రెడ్డి తరలివెళ్లారు. కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఎంపిలు సురేశ్‌కుమార్ శెట్కార్, బిజెపి ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు రోహిత్ రావు, డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరావు, మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, నీలం మధుముదిరాజ్, శ్రావణ్ కుమార్‌రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, చీఫ్ సెక్రటరీ సంగీత, ఐజి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంతప్ప, సుప్రబాతరావు, చిట్టి దేవేందర్ రెడ్డి, ఆంజనేయులుగౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, గోవింద్‌నాయక్, భూమయ్య, సతీష్, నరేందర్‌గౌడ్, గౌస్, మహేష్‌గుప్తా, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వనదుర్గా భవాని మాతను దర్శించుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**పిసిసి హోదాలో చెప్పా సిఎంగా వస్తానని...**

పిసిసి హోదాలో వచ్చి సిఎంగా వస్తానని చెప్పినట్లు సిఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మెదక్ చర్చిలో సిఎం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చర్చి నిర్మాణం కోసం చేపట్టిన పనికి ఆహార పతకం స్ఫూర్తితోనే ప్రభుత్వం ఉపాధి హామి పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. మెదక్ మహా దేవాలయం చర్చిలో జరిగిన 100 ఏళ్ల క్రిస్మస్ ఉత్సవాల్లో సిఎం, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ చర్చి నిర్మాణంతో పేదల కడుపులు నింపారని గుర్తుచేశారు. భవిష్యత్తులో చర్చి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో క్రిస్టియన్ దళిత, గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద ప్రభుతం 10 లక్షలకు పెంచామని, రైతాంగానికి 500 బోనస్, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు సిఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లలో దేవాదాయ శాఖ విఫలం

**పాపన్నపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనకై చేసిన ఏర్పాట్లలో దేవాదాయ ధర్మాదాయ శాఖ విఫలమైనట్లు నాయకులు విమర్శిస్తున్నారు. బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి ఏడుపాయలకు చేరుకోగా కొబ్బరి మట్టలు, అరటి మొక్కలుగా కానిపించడంతో నాయకులు ఆలయ ఇఓ చంద్రశేఖర్ తీరుపై రుసరుసలాడారు. ఏడుపాయల ఆలయానికి సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం హాజరు కాగా రాజగోపుం నుంచి ఆలయం వరకు రెడ్ కార్పెట్ వేసి ఏదో నామమాత్రంగా ఏర్పాటు చేశారే తప్ప ఆకర్షణ లేని విధంగా చర్యలు చేశారని, ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ప్రధాన ద్వారం ముందు మంటపంతో పాటు మూలవిరాట్ విగ్రహానికి బంగారు కిరీటం తొడగకుండా వెండి కిరీటం తొడగంతో స్థానిక నాయకులు ఆలయ అధికారులపై పెదవి విరిచారు.

**కొబ్బరి మట్టలు.. అరటి మొక్కలు...**

ఆలయానికి తొలి మారు ముఖ్యమంత్రి వస్తున్నా ఆలయం ముందు కేవలం కొబ్బరి మట్టలను కట్టి రహదారి వెంట కొబ్బరి మొక్కలను ఏర్పాటు చేశారు. ఆలయంలో అమ్మవారిని అలంకరణ చేయడంతో సైతం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మూల విరట్ విగ్రహం వెనుకాల ఏర్పాటు చేసే మకర తోరణంకు వివిధ రకాల పూలతో అలంకరించారే ప్ప ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అమ్మవారిని అలంకరించలేదని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదని నాయకులు విమర్శిస్తున్నారు.

**భారీ భద్రత-గట్టి నిఘా...**

ఏడుపాయల క్షేత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను పురస్కరించుకుని బుధవారం భారీ భద్రత ఏర్పాట్లు చేసి డేగకన్నుల నిఘా, మెటల్ డికెటక్టర్‌లు డాగా స్క్వాడ్‌లతో సుమారుగా 400 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో అనుక్షణం ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షిస్తూ ఉన్నారు.

**సిఎంఒ ఆదేశాలు భేఖాతరు...**

ఏడుపాయల క్షేత్రంను సిఎం రేవంత్‌రెడ్డి సందర్శించనుండటంతో మంగళవారం సిఎంఒ అధికారి ప్రకాశ్ సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించి అధికారులకు, బాధ్యులకు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సిఎం ఆలయానికి చేరుకునే దారిలో ఎత్తుపల్లాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించినా ఆలయ అధికారులు స్థలాలపై కార్పెట్లు కప్పారే కాని పూడ్చలేకపోయారు. అధికారుల తీరుపై అదనపు కలెక్టర్ నగేష్ అసహనం వ్యక్తం చేశారు.

### కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

## రైతులను బెదిరించి నల్లమట్టి అక్రమ రవాణా

### ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

**హత్నూర డిసెంబరు 25, ప్రభాతవార్త:** జిల్లాకలెక్టర్ ఆదేశాలను రెవెన్యూ ఇరిగేషన్ పోలీస్‌శాఖ అధికారులు బేఖాతలు చేస్తున్నారని, హత్నూర మండలం తుర్కలఖానాపూర్ గ్రామ పరిధిలోని బుడుమయ్య కుంట ఆయకట్టు రైతులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. పంట పొలాలకు ఆధారమైన కుంట నుండి, నల్లమట్టి తీయొద్దంటూ ప్రాధేయపడినా, బలవంతంగా మట్టి తరలిస్తున్నారని, సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా రాత్రిపూట టిప్పర్లలో నల్ల మట్టి తరలిస్తున్నారని, మంగళవారం రాత్రి టిప్పటర్లను అడ్డుకొని, పోలీసులకు ఫోన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బలవంతంగా తరలిస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం ఉందా అనే అనుమానం కలుగుతుందిని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధశాఖల అధికారుల అండదండలతోనే నల్లమట్టి అక్రమ రవాణ జరుగుతుందని స్థానికులు అరోపించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకొని నల్లమట్టి అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై హత్నూర తహసీల్దార్, ఆర్ఐలను ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు. ఇరిగేషన్ డిఇఇ రవికుమార్ మాట్లాడుతూ బుధవారం మరో సారి హత్నూర పిఎస్‌లో ఫిర్యాదు చేశామని అన్నారు. ఎస్ఐ సుభాష్ మాట్లాడుతూ అక్రమంగా మట్టితరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశామని అన్నారు. ఈరోజు నుండి పోలీసు సిబ్బంది పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపణల్లో వాస్తవంలేదన్నారు.



యంత్రంతో నల్లమట్టి తవ్వుతున్న దృశ్యం

## ఏసుక్రీస్తు బోధనలు అందరూ అనుసరించాలి

**నర్సాపూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలో బుధవారం క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలో సీఎస్ఐ చర్చి, పలు చర్చిల్లో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ దారా సందీప్ అయ్యవారు ఏసుక్రీస్తుకు ప్రార్థనలు చేసి పెద్ద కేకను కట్‌చేసి స్వీట్లు అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు పాటలు పై నృత్యాలు ప్రదర్శించగా అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్స్ ధారా సందీప్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. పాపులను రక్షించుటకై ఏసుప్రభువు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఆయన బోధనలు ముక్తి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ క్రిస్టియన్స్ కమిటీ సభ్యులు లక్ష్మణ్, సాగర్, జానీ క్రిస్టియన్ సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నాగులపల్లిలో క్రిస్మస్ వేడుకలు...**

నర్సాపూర్ మండల పరిధిలో నాగుల పల్లి గ్రామంలో బుధవారం క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని గ్రామంలోని సి ఎస్ ఐ వెస్లీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రస్బి టరి ఇంచార్జ్ సందీప్ కుమార్ హాజరయ్యారు ఈ మేరకు క్రీస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ చర్చిలో పాటలు ప్రార్థనలు ఎరిపి ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తాళ్ల శ్రీనివాస్, క్రిస్టియన్స్ సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు



కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

### గంజాయి తాగుతూ పట్టుబడిన

## నలుగురు యువకుల అరెస్టు



నిందితుల వివరాలు తెలుపుతున్న సిఐ, ఎస్ఐ

**చేర్యాల, డిసెంబరు 25,ప్రభాతవార్త :** గంజాయి తాగుతూ పట్టుబడిన నలుగురు యువకులను చేర్యాల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శ్రీను తెలిపారు. బుధవారం చేర్యాల పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నీరేష్‌తో కలిసి సిఐ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. చేర్యాల పట్టణ శివారు గుర్జకుంట వాగు వద్ద పట్టణానికి చెందిన రాసూర్ నవీన్, చుంచనకోట గ్రామానికి చెందిన ఏశబోయిన కర్ణాకర్, పొన్నబోయిన పవన్, చిట్యాకురు శ్రవణ్ గంజాయి తాగుతూ కొంత అమ్ముతున్నారన్న సమాచారం అందడంతో దాడులు నిర్వహించి వారినుండి 50 గ్రాముల గంజాయితోపాటు ఒక ట్రాలీఆటో, ఒక స్కూటీ, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎవరైన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితో కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ సమావేశంలో ,కానిస్టేబుల్ హనుమంతూ ఉన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లాలో బుధవారం క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పురస్కరించుకొని ప్రార్థన మందిరాలను రంగు ర ంగుల విద్యుత్ దీపాలతో అలంకరి ంచారు. ఉదయం చిన్న పెద్ద అందరూ నూతన వ స్త్రాలు ధరించి ప్రార్థన మందిరాలకు చేరుకున్నారు. క్రైస్తవులు బైబిల్‌తో కుటుంబ సభ్యులతో కలసి వచ్చి చర్చిల్లో ప్రార్థనలు చేశారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాస్టర్లు క్రిస్మస్ విష్టతను, క్రీస్తు జని ్మంచిన విధానాన్ని వివరించారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని చర్చిల్లోకి క్రైస్తవుల పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రార్థనలు చేశారు. భక్తి పాటలు పాడారు. చర్చిలన్ని ఏసునామస్మరణతో మార్మోగాయి.

**క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు...**

ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రభోదించారని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లాకేంద్రంలోని సీఎస్ఐ చర్చ్‌లో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి క్రిస్మస్‌కు బిఆర్ఎస్ హయాంలో సిఎం కెసిఆర్ పదేళ్లపాటు తోఫాలను అందించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తోఫాలను కొనసాగించకుండా ఆపివేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ ఫాస్టర్లు, బిఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

**అభయ జ్యోతి మనోవికాస కేంద్రంలో...**

సిద్దిపేటలోని నర్సాపూర్ ఎక్స్‌రోడ్డులో గల వికలాంగుల అభయజ్యోతి మనోవికాస కేంద్రంలో ఎస్‌పిఎల్ అధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ వినోద్‌మోదాని ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పాల్గొని కేక్ కట్ చేసి మానసిక వికలాంగులను సంతోషపరిచారు. అనంతరం మానసిక వికలాంగులకు బహుమతులను అందించారు. కార్య క్రమంలో కౌన్సిలర్ అడ్డగట్ట కావేరి అంజి, బిఆర్ఎస్‌నాయకులు అడ్డగట్ట శేఖర్ పాల్గొన్నారు.

**నందారం గ్రామంలో...**

**అక్కన్నపేట, డిసెంబరు 25,ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు జన్మదినాన్ని ప్రపంచమంతా జరుపుకోవడం సంతోషకరమైన విషయమని పాస్టర్ మేకల దయాకర్ అన్నారు. బుధవారం నందారం గ్రామంలోని బేతేలు ప్రార్థన మందిరంలో క్రిస్మస్‌వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు నృత్యాలు చేస్తూ పాటలు పాడి అం దరిని అలరించారు. అనంతరం సంఘ సభ్యులతో కలసి పాస్టర్ దయాకర్ కేక్ కట్ చేసి స్వీట్లు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**పాపన్నపేట మండలంలో...**

**పాపన్నపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటతోపాటు మిన్పూర్, గాజులగూడెం, ఆర్కెల, పొడ్చన్‌పల్లి, గాంధారిపల్లి, నర్సింగి, చికోడ్, మల్లంపేట్, కొత్తపల్లి, అన్నారం తదితర గ్రామాల్లో బుదవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చర్చిలను ప్రత్యేకంగా అలంకరించి కేక్‌లు కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**చిన్నకోడూరు మండలంలో...**

**చిన్నకోడూరు/నంగునూర్/కొమురవెల్లి, డిసెందరు 25, ప్రభాతవార్త:** చిన్నకోడూరు మండలంలో ఘనంగా క్రిస్మస్ జరుపుకున్నారు. చిన్నకోడూరుతోపాటు గోనెపల్లి, మల్లారం, మైలారం, గంగాపూర్, రామునిపట్ల, చర్లఅంకిరెడ్డి పల్లి, మాచాపూర్, అల్లీపూర్, చంద్లాపూర్ తదితర గ్రామాల్లో వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు.

**నంగునూరు మండలంలో...**

నంగునూరు మండలం పాలమాకుల, నంగునూరు, ముండ్రాయి, రాజగోపాల్‌పేట, నర్మెట్ట తదితర గ్రామాల్లో చర్చిలను అందంగా అలంకరించి క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. క్రైస్తవులు ప్రార్థనా మందిరాలకు వచ్చి ప్రార్థనలు జరిపి ఫాస్టర్‌ల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

**కొమురవెల్లి మండలంలో..**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కొమురవెల్లితోపాటు ఐనాపూర్, తపాస్‌పల్లి, మరిముచ్చల, గౌరయపల్లి, గురవన్నపేట, రాంసాగర్, కిష్టంపేట తదితర గ్రామాల్లోని క్రైస్తవులు నూతన వస్త్రులు ధరించి బైబుల్ చేత బూని చర్చిలో ప్రార్ధనలు చేశారు.



సిద్దిపేటలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని బహుమతులు అందిస్తున్న హరీష్‌రావు




నందారం గ్రామంలో క్రిస్మస్ వేడుకల దృశ్యం

## ఉన్నవ లక్ష్మీనారాయణ సామాజిక చైతన్య రచయిత



ప్రసంగిస్తున్న నాళేశ్వరం శంకరం

**చిక్కడపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** వందేళ్ల క్రితమే మాల పల్లి నవల రాసి సమాజం లోని రుగ్మతలు ను విమర్శ చేసిన ఉన్నవ లక్ష్మీ నారాయణ సామాజిక చైతన్య రచయిత అని పలువురు ప్రముఖులు కొనియడారు. బుధవారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా మారుతీ కళా వేదికపై ఉన్నవ లక్ష్మీ నారాయణ సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్ధన మూర్తి అద్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత నాళేశ్వరం శంకరం హాజరై మాట్లాడుతూ తెలుగు నవలా సాహిత్యంలో ఉన్నవ లక్ష్మీ నారాయణ కు ప్రత్యేక స్థానం వుందన్నారు అయన రచయిత గానే కాక గాంధీజీ పిలుపు నందుకొని దళిత దీన జన ఉద్ధరణ కు కార్యాచరణ చేపట్టిన మహనీయులు అని వివ రించారు. గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్యయోధుడుగా, తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా విశేషమైన కీర్తి పొంది, సాహిత్యం ద్వారా హరిజనోద్ధరణకు కృషి చేసిన ప్రముఖ న్యాయవాది అని అన్నారు. ఆయన రచించిన నవల మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పధంలోనూ ఒక ముఖ్యమైన ఘట్టం అని అన్నారు. పంతొమ్మిదవ శతాబ్దపు తొలిభాగంలోని ప్రముఖ ఆంధ్ర నాయకులలో, ఉన్నవ లక్ష్మీనారాయణ పేరు చాలా గౌరవప్రదమైన స్థానాన్ని ఆక్రమించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కవుల సంఘం అధ్యక్షుడు సుతారపు వెంకటనారాయణ, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ఎస్.బి.రామ్, కవి, వ్యాసకర్త మిద్దె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం అటల్ బిహారీ వాజ్‌పేయి

**-గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్**



జిహెచ్ఎంసి పారిశ్యుద్ధ కార్మికులకు పండ్ల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం అటల్ బిహారీ వాజ్‌పేయి" అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. ఆయన సేవలు, జాతీయత పట్ల పూర్తి నిబద్ధతకు నిండు నిదర్శనం అన్నారు. బుధవారం గాంధీనగర్ డివిజన్ లో అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలు బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో డివిజన్ బిజెపి నేత శశాంక్ ఆధ్వర్యంలో పారిశ్యుద్ధ కార్మికులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా .పావని వినయ్ కుమార్ పాల్గొని కార్మికులకు పండ్లను పంచిపెట్టారు. మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం పాటుపడి, భారతదేశం పట్ల ఆయన నిస్వార్థ అంకితభావానికి, అర్ధ శతాబ్దంపాటు సమాజానికి, దేశానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా భారత అత్యున్నత పురస్కారాలను అందుకున్న మహోపన్యాసకుడు అటల్‌జీ, అని ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ , డివిజన్ అధ్యక్షులు శ్రీ రత్న సాయి చంద్ , సీనియర్ నాయకులు శ్రీకాంత్, దామోదర్, డి.సాయి రెడ్డి, కృష్ణ చారి, భారత్, సుక్క యాదగిరి, నర్సింహ, చిర్ర యాదగిరి, దోనేటి సత్యం, లక్ష్మీనారాయణ, నీరజ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ రాజగోపాల్ రచించిన 'ఓ మనిషి మారవా' పుస్తకావిష్కరణ

**చిక్కడపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త :** వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహక సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ విడి.రాజ గోపాల్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వి. ఎస్.రావు, డి ఎల్ రాజు వివరించారు. 2025 జనవరి ఒకటవ తేదీన నగరంలోని నారాయణగూడ తాజ్‌మహల్ హోటల్‌లో ఉదయం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరవుతారని, కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, సుప్రసిద్ధ కవి బిక్కి కృష్ణ, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ప్రముఖ సాహితీ వేత్త వాసిరెడ్డి మల్లీశ్వరి, సినీ గీత రచయిత సాధనాల వెంకట స్వామి నాయుడు తదితరులు పాల్గొంటారని తెలిపారు. కొప్పుల ప్రసాద్ రచించిన 'నా గుండె సవ్వడి', గద్వాల్ సోమన్న రచించిన 'చిరు దువ్వెలు', డాక్టర్ వి డి.రాజ గోపాల్ రచించిన 'ఓ మనిషి మారవా' పుస్తకాన్ని వాసిరెడ్డి మల్లీశ్వరి సమీక్ష చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అంబా రవీంద్ర బృందం చే గానామృతం ఉంటుందని పేర్కొన్నారు.

## వాజ్‌పేయి శతజయంతిలో పాల్గొన్న బిజెపి నేతలు



ప్రదర్శనలో పాల్గొన్న బిజెపి నేతలు. చిత్రంలో జి.కిషన్‌రెడ్డి, డా.కె.లక్ష్మణ్ తదితరులు

**సైఫాబాద్, డిసెంబర 25 ప్రభాతవార్త:** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు ( సుపరిపాలన దినోత్సవం) ను పురస్కరించుకుని బుధవారం వందలాది మంది బిజెపి కార్యకర్తలు నగరంలో భారీగా ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుంచి నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వరకు కొనసాగింది. తొలుత కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మన్ తదితరులు అంబేద్కర్ విగ్రహానానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రదర్శనంలో పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శన లిబర్టి, బషీర్‌బాగ్, అబిడ్స్, నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వరకు జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

### వాజ్‌పేయ్‌ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి : కార్పొరేటర్

**బేగంపేట డిశంబరు 25,ప్రభాతవార్త :** దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రశ్రీకాంత్ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం డివిజన్ పరిధిలోని పాన్‌బజార్ కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ చీరె సుచిత్ర, రాష్ట్ర ఓబీసీ నాయకులు చీరె శ్రీకాంత్‌లు వాజ్‌పేయి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల ప్రతాప్, ఆనంద్‌వ్యాస్, ఎస్సీనరేష్, జిల్లా నాయకులు టి.స్వప్న ,సందీప్, శ్రీనివాస్‌యాదవ్, హెచ్.వేణుగోపాల్, నరేంద్రపాల్, జై.కిరణ్, రఘు, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుతున్న నేతలు





అటల్ బిహారి వాజపేయికి నివాళులు అర్పిస్తున్న నేతలు



గుడిమల్కాపూర్ లో అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బిజెపి నాయకులు.



జియాగూడలో అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న స్థానిక కార్పొరేటర్ బోయిని దర్శన్.



మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా హైదర్ గూడలో ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

# అటల్‌బిహారీ వాజ్‌పేయి ఘన నివాళులు

**వారాసిగూడ చౌరస్తాలో..**

**సికింద్రాబాద్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని స్వర్గీయ అటల్‌బిహారీ వాజ్‌పేయి శతయంతి ఉత్సవాలలో భాగంగా వారాసిగూడ చౌరస్తా వద్ద బీజేపీ నేతలు కేక్ కట్‌చేసి ఘనంగా జరిపారు. స్థానికులకు స్వీట్లు పంపిణి చేశారు. మాజీ కార్పొరేటర్ స్వరూపాగౌడ్ మాట్లాడుతూ నేటి యువత ఆయన మార్గంలో నడవాలని సూచించారు. అలాంటి నాయకుడిని నేటితరం నాయకులు అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేశబోయిన రఘు, రవిప్రసాద్‌గౌడ్, దత్తు, ఓంప్రకాష్, సురేష్, సుబ్బారావు, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి నగర్ ఇన్కయిస్ సర్కిల్‌లో**

**నిజాంపేట్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ ఇన్కయిస్ సర్కిల్‌లో బుధవారం బీజేపీ అధ్యక్షులు నరేంద్ర చౌదరి అధ్యక్షతన భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజపేయి శత జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం నేతలు మాట్లాడుతూ నేటితరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాల్సిన నాయకుడు వాజపేయి అనీ, విలువలతో కూడిన రాజకీయాలకు, నీతి, నిజాయితీ, దేశభక్తి తోకూడిన రాజకీయాలకు మారుపేరు వాజపేయి అనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ డా.ఎం.ఆర్.ఎస్ రాజు, జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్ర మోళి, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ సుమన్ రావు, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు మదన్ గౌడ్, సత్యనారాయణ, శివకుమార్, కార్యదర్శి నల్లమోతు నరేష్, మహిళా నాయకురాలు అరుణ, సోషల్ మీడియా ఇంచార్జి సాయి కిషోర్, కార్యవర్గ సభ్యులు రాహుల్, యువమోర్చా అధ్యక్షులు అనిరుద్ర ఉపాధ్యక్షులు అర్జున్, ప్రసాద్ రెడ్డి, విహెచ్‌పి వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**గుడిమల్కాపూర్‌లో...**

**మెహిదీపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు బుధవారం కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. గుడిమల్కాపూర్ డివిజన్ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్థానిక బిజెపి నేతలు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి, భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. అణువణువు దేశభక్తిని నింపుకొని తనువంత పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడు వాజ్ పేయి అన్నారు. నివాళులర్పించిన వారిలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ నాయకులు గంగాధర్, బోడి అశోక్ కుమార్ యాదవ్, డిజ్వర్ సింగ్, ఉదయ్ కుమార్, ఆకుల గోవర్ధన్, ఉమారాణి, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, కట్ల అశోక్, దేవర వంశీ, పూర్ణ చందర్ రావు, కట్ట నర్సింగ్ రావు, సందేశ్ యాదవ్, ప్రభు పూజారి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**జియాగూడ డివిజన్ లో క్రికెట్ పోటీలు.**

కార్వాన్ నియోజకవర్గం జియాగూడ డివిజన్ లో అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక కార్పొరేటర్ బోయిని దర్శన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం పోటీల ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అదేవిధంగా లంగర్ హౌస్ డివిజన్ లో అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి స్థానిక నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**నార్సింగిలో...**

**నార్సింగి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** రాజకీయాలలో అజాత శత్రువు, కడదాకా విలువలతో కూడిన రాజకీయం చేసి... నవ భారత వికాసానికి పునాదులు వేసిన మహా నేత అటల్ బిహారి వాజ్‌పాయి అని రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం వాజ్‌పాయి జయంతిని పురస్కరించుకొని నార్సింగి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో పారిశుద్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అంతకు ముందు వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లక్ష్మీనారాయణ, బిక్షపతి యాదవ్‌లు మాట్లాడుతూ అధికారం కోల్పోతున్నా, ఒకే ఒక్క సీటును కొనకుండా ప్రధాని పదవిని తృణప్రాయంగా వదిలేసిన మేరు నగధీరుడు, రాజకీయ కురువృద్ధుడు వాజ్‌పాయి అని గుర్తు చేశారు. వాజ్‌పాయి మచ్చలేని మహా నాయకుడని, జీవితాంతం నమ్మిన సిద్ధాంతంను వీడలేదని, విలువలకు అగ్రపీఠం వేశారని తెలిపారు. నేటి యువత వాజ్‌పాయి వారసత్వంను పుణికిపుచ్చుకోవాలని, రాజకీయాలలో రాణించాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సిహ్మారెడ్డి, మెండె నాగేష్, బుచ్చిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నాగేష్, శ్రీనివాస్, కిరణ్, శివరాజ్, అనిల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కోకాపేట్‌లో భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పాయి జయంతిని పురస్కరించుకొని పారిశుద్య సిబ్బందికి దుప్పట్లను పంచుతున్న బిజెపి నేతలు

## ప్రతి కార్మికుడికి నాలుగు ఇంక్రిమెంట్లు, ప్రతినెల నాలుగువేల షిఫ్టింగ్ బెనిఫిట్స్ ఇప్పిస్తా

**-ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు మాజీ ఎంపి సంజీవరెడ్డి హామీ**





విఎస్‌టి వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచార సమావేశంలో ప్రసంగిస్తున్న ఐఎన్టియుసీ జాతీయ అధ్యక్షుడు మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి

**చిక్కడపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యకులుగా తనను గెలిపిస్తే కంపెనిలోని 386 మంది కార్మికులకు, నాలుగు ఇంక్రిమెంట్లు, ప్రతినెల నాలుగువేల షిఫ్టింగ్ బెనిఫిట్స్ ఇప్పిస్తానని ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు మాజీ ఎంపీ టి సంజీవరెడ్డి కార్మికులకు హామి ఇచ్చారు. బుధవారం అడిక్‌మెట్‌లో జరిగిన జి సంజీవరెడ్డి గ్రూప్ కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, 2027లో జరిగే లాంగ్ టర్మ్ అగ్రిమె (ఎల్‌టిఎ) లో ప్రతి కార్మికుడికి డిఎను సరిసమానంగా ఇప్పిస్తామని ఆయన హామి ఇచ్చారు, విఎస్టీ అజామాబాద్లో ఉన్న వర్కింగ్ కండిషన్ను తూప్రాన్లో కూడా కొనసాగించేందుకు అక్కడున్న విఎస్టి కంపెనీలో 24గంటల ఎమర్జెన్సీ వ్యాన్ ప్రయాణ సౌకర్యాలను అందుబాటులో పెడతామని తెలిపారు. కంపెనీలలో జరిగే అపాయింట్మెంట్లో అవినీతి జరగకుండా నిజాయితీగా చేస్తామన్నారు. కార్మికులు తూప్రాన్కు వెళ్లి వచ్చేందుకు మంచి కండిషన్ గల బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు, కంపెనీలో కార్మికులకు మంచి క్యాంటీన్ సౌకర్యం, వైద్య సౌకర్యం కల్పిస్తామని సంజీవరెడ్డి కార్మికులకు ఏమి ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి కంపెనీని తూప్రాన్కు తరలించి కార్మికులకు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఈనెల 28న జరిగే ఎన్నికల్లో కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని తన ఎన్నికల గుర్తు 'త్రాసు' గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సంజీవరెడ్డి కోరారు. ఈ సమావేశంలో సంజీవరెడ్డి గ్రూప్ కార్మిక నాయక రాజు ఎల్‌డి.పాల్, శ్రీనివాసయాదవ్, నాగేష్, సమద్, జానకి రామ్, కృష్ణారెడ్డి, డి శ్రీనివాస్, ఐఎన్టియుసీ రాష్ట్ర నాయకులు ఆర్డి చంద్రశేఖర్, విజయకుమార్ యాదవ్, ఎన్. అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నేత వాజ్‌పేయి

**హైదరాబాద్ డిసెంబరు 25,ప్రభాతవార్త:**

భారతదేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన నేత వాజ్ పేయి అని బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ అన్నారు. బుధవారం వాజ్ పేయి శత జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాంచందర్‌రావుతో కలిసి మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషం. దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి. ప్రోక్రాన్ అణుపరీక్షలు, స్వర్ణ చతుర్భుజీ, గ్రామీణ సడక్ యోజన ఆయన చలువేనని అన్నారు. పార్లమెంట్ లో బలనిరూపణ విషయంలో అనేక మంది ఇతర పార్టీలో ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నీతి, నిజాయితీగా వ్యవహరించి పదవిని కోల్పోయిన మహనీయుడు వాజ్ పేయి అని కొనియాడారు. వాజ్ పేయి అడుగుజాడల్లో ఆయన ఆశయాలను అమలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీ అని కొనియాడారు. అనేక అభిబృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు.



రక్తదానశిబిరంలో పాల్గొన్న పెరికసురేష్, రాంచందర్‌రావు తదితరులు

## దళితుల ఆశాజ్యోతి మాజీ మంత్రి సదాలక్ష్మి

**-మాజీ మంత్రి జానారెడ్డి**



టి.ఎన్.సదాలక్ష్మి జయంతి వేడుకలలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కే.జానారెడ్డి

**ముషీరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** దళితుల ఆశాజ్యోతి, తొలి తెలంగాణ ఉద్యమ నేత మాజీ మంత్రి టి.ఎన్.సదాలక్ష్మి అని మాజీ మంత్రి కే.జానారెడ్డి కొనియాడారు. బుధవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో సదాలక్ష్మి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ టీఎన్ సదాలక్ష్మి సేవలకు గుర్తింపుగా ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. మంత్రిగా, డిప్యూటి స్పీకర్‌గా, తెలంగాణ తొలిదశ ఉద్యమకారురాలుగా, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఆమె చేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుష్పలీల, మాజీ ఐఆర్‌పీఎస్ అధికారి భరత్‌భూషన్, బి.ఎస్.పి.రాష్ట్ర మాజీ అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్, ప్రముఖ కవి జూపాక సుభద్ర, బహుజన గాయకుడు సెక్క రామనర్సయ్య, దళిత సంఘాల నాయకులు పోకల కిరణ్‌మాదిగ, జయంతి ఉత్సవాల కమిటీ ఛైర్మన్ డాక్టర్ వంశతిలక్, ఎంఆర్‌పీఎస్ నాయకులు మేడి రమణ, నందు నరసింహారావు, తిరుపతి, పుంజాల సుధాక్, కృపాకర్‌మాదిగ, గొల్లపల్లి దయానంద్ పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు



ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** భారతరత్న మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ప్రభుత్వ రోగులకు ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, ప్రధానిగా వాజ్‌పేయి కీర్తిగడించారని గుర్తుచేశారు. అద్వానితో కలిసి బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి, రెండుసార్లు ప్రధానిగా పనిచేసిన వాజ్‌పేయి అవినీతి రహిత సమాజ స్థాపనకు ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం అసుపత్రి సుపరిండెంట్ ఉమతో మాట్లాడి సదుపాయాలను తెలుసుకున్నారు. ఏదేని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, గోవిందాచారి, గంగాని శ్రీను, వస్పరి వెంకటేష్, వీరేష్ పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల సేవలు ఎనలేవని

**హయత్‌నగర్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని ఆయా విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎంజెఎఫ్ లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గ్రేటర్ ఆధ్వర్యంలో స్వెట్టర్స్‌ను అందించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మోహన్‌రావు, కృష్ణారెడ్డి మాట్లాడుతూ... రోజువారి జీవనంలో మున్సిపాలిటీ కార్మికులు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఉదయం సూర్యోదయానికి ముందు సాయంత్రం సూర్యాస్తమయం వరకు కార్మికులు నిర్విరామంగా సేవలు అందిస్తూనే ఉంటారని, చలికాలం నేపథ్యంలో 200 మంది కార్మికులకు క్లబ్ తరపున స్వెట్టర్లు అందించాలని నిర్ణయించినట్లు వివరించారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, రాజలింగం, బొర్రసురేష్ పాల్గొన్నారు.

## దేశంలో పుట్టిన గొప్ప ఆణిముత్యం వాజ్‌పేయి

**-తెలంగాణ అడ్వకేట్ జెఏసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

**ముషీరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మన దేశంలో పుట్టిన ఒక గొప్ప ఆణిముత్యం అటల్ బిహారీ వాజ్‌పేయి అని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా కవాడిగూడలో ఆయన వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని యువతను, యువ రాజకీయ నాయకులను వాజ్‌పేయి ఎంతో ప్రభావితం చేశారని, పదవిలో ఉన్నా లేకున్నా ఆయన నిరాడంబర జీవితం ఎందరికో ఆదర్శమని కొనియాడారు. సిద్ధాంత పూర్వక రాజకీయాలు చేసిన వాజ్‌పేయి ఉపన్యాసం అంటే పార్టీలకు అతీతంగా ప్రజలు తరలి వచ్చే వారని, ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అధికార పార్టీ ఆయన సేవలను వినియోగించుకునేదని గుర్తు చేశారు. పార్టీల కు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అందరి మన్నన లు పొందిన ఏకైక నాయకులు, భావితరాల యువ నాయకులకు ఆదర్శనీయుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని, ఆయన సేవలు చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాయని కొనియాడారు.

### ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



క్రిస్టమ్ కేక్‌ను కట్ చేస్తున్న పార్టీ నాయకులు

**సైఫాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకుల కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ సలీం మాట్లాడుతూ పండుగలు చేసుకోవడం మనుషుల మధ్య అవగాహన ఏర్పడుతుందని, స్నేహ, సంబంధాలు మెరుగుపడతాయని, అందరిలోనూ ఐక్యత పెరుగుతుందన్నారు. పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ పండుగలు అనేవి మనుషులను దగ్గర చేయడానికి పనికి రావాలని, విడదీయటానికి కాదని, అన్ని మతాలు సమానమైనవని, ఎన్ని కులాలు మతాలు ఉన్నా మనుషులంతా ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యుమునాగౌడ్, విజయ మల్లంగి, షరీఫ్, అబ్బాస్, మొహమ్మద్ బాజీబాబా, జైసింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


### భగవంతునిలీల-సందేశాత్మక భూతకాలం నాటకం

**- ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**

**రవీంద్రభారతి, డిసెంబరు 25 ప్రభాతవార్త :** మనిషిని సృష్టించిన భగవంతుడికి ఆ మనిషికి ఏది ఎంత ఇవ్వాలో తెలుసునని, ఎన్ని పూజలు చేసినా మనమడిగినదల్లా ఇవ్వడు....ఇస్తే జరిగే అనర్ధమూ తెలుసు.. సృష్టిఓ మనం చేయవలసిందల్లా మనవాటా మనం తీసుకోవాలి.. అలా కాదని అత్యాశకిపోతే అధికంగా ఏమీ రాకపోగా ఉన్నది కూడా ఊడుతుందనే ఆ భగవంతుడి లీలలు తెలిపేదే ఈ సందేశాత్మక భూతకాలం నాటకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి వివరించారు. అందుకే జీవితాన్ని జీవించాలనుకుంటే భూతకాలాన్ని పీడకలలా భావించి విస్మరించాలి, వర్తమానంలో కలలు కనాలి, శ్రమించాలి, భవిష్యత్తును భగవంతుడే నిర్ణయిస్తాడనేది ఈ నాటకం సారాంశమని విశదీకరించారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 27 శుక్రవారం రాత్రి 6.45గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గోవాడ క్రియేషన్స్ సమర్పణలో ప్రదర్శించే భూతకాలం నాటకం రచన ఎం.దివాకరబాబు, దర్శకత్వం డా. వెంకట్ గోవాడ అని పేర్కొన్నారు. అధికసంఖ్యలో నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి నాటకాన్ని ఆశాంతం తిలకించి స్ఫూర్తినిపొంది విజయవంతం చేయాలని డా. కె.వి.రమణాచారి కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హయత్‌నగర్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 9వ వార్డులోని బిలివర్ ఈస్టర్న్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు దండెం రాంరెడ్డి హాజరై కేకును కోసి శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు నూతన వస్త్రాలు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం ఛైర్మన్ జయకుమార్, సుజాత, సైమన్, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, రాజు పాల్గొన్నారు.



కేకును కోస్తున్న మురళీధర్‌రెడ్డి, రాంరెడ్డి

## వీధిదీపాలు వెలగడం లేదు

**-ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ వాసుల ఇబ్బందులు**

**బేగంపేట డిశంబరు 25,ప్రభాతవార్త :**

బేగంపేట ప్రకాశం నగర్ ఎక్స్‌టెన్షన్ 1.1.27బై 34బై బి 28చెత్త కుండీ పక్కలైన్ లో వీధి దీపాలు లేక వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీంతో ఈ ప్రాంతం చీకటి మయంగామారిపోయింది. దీంతో ఈ ప్రాంతం అసాంఘిక కార్యక్రమాలకు మారిందని, స్థానికులు భయాందోళణలు వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం అయిందంటే చాలు ఈ ప్రాంతంలో కొందరు గంజాయి కూడా సేవిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మందుబాబులకు కూడా ఈ ప్రాంతం అడ్డాగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. విద్యుత్ దీపాలు వెలగక పోతుండటంతో సాయంత్రం అయిందంటే చాలు ఈ వైపు నుంచి వెళ్లాలంటే భయంగా ఉందని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రాంతంలో విద్యుత్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రకాశం నగర్ ఎక్స్‌టెన్షన్ వాసులు కోరుతున్నారు.

## కాటేదాన్‌లో అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి



కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదన్ బిజెపి కార్యాలయంలో బుధవారం భారత రత్న, భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనదేశానికి చేసిన సేవలను శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి, వెంకట రమణ గుప్తా, నవారు మురళీధర్ రెడ్డి, తలారి చిన్న, ఎన్.జగన్, వల్లూరి శ్రీనివాస్, ఎల్‌వి.రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, మోహన్ అనిల్ రెడ్డి, నందు, చందు నాయక్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే పాతబస్తీ అభివృద్ధి

**- మహ్మద్ ఇలియాస్ ఖురేషీ**



ఎమ్మెల్సీ కవితను కలిసిన చార్మినార్ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ

**చార్మినార్, డిసెంబరు 25 ప్రభాతవార్త :**

పాతబస్తీ బిఆర్ఎస్ హయాంలోనే అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి సాధించిందని చార్మినార్ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ అన్నారు. చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవితను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్మినార్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పరిస్థితి గురించి ఎమ్మెల్సీ కవితకు వివరించానని, బిఆర్ఎస్ పాతనగరం అభ్యున్నతి కోసం అన్ని విధాల కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

## నవ భారత నిర్మాత వాజ్‌పేయి : రాంగోపాల్‌రెడ్డి

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** నవభారత నిర్మాత భారత మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం వాజ్‌పేయి శత జయంతిని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలసి ఆయన వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు లక్కిరెడ్డి తిరుమల, బత్తుల శంకర్ బాబు, గొల్లపల్లి వీరాచారి, రాజేంద్రప్రసాద్, లక్ష్మణ్, చందు, సంపత్ పాల్గొన్నారు.

**వాజ్‌పేయి అభిమాన సంఘం ఆధ్వర్యంలో...**

వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో ఆయన అభిమానసంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల శంకర్‌బాబు, దొడ్డి శ్రీనివాస్, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అనంతస్వామి, వెంకటేష్, కిష్టయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించిన నేత గౌరీజీ



మాట్లాడుతున్న ప్రజ్ఞా పరాండె

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** నక్సలైట్లు, వామపక్షవాదులు స్వైర విహారం చేస్తున్న రోజులలో భుజానికి ఒక జోలె వేసుకొని రాష్ట్రమంతా పర్యటిస్తూ గౌరీశంకర్‌జీ విద్యార్థుల్లో జాతీయభావాన్ని పెంపొందించారని నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్ న్యూఢిల్లీ చీఫ్ అడ్వైజర్ ప్రజ్ఞా పరాండె అన్నారు. జిల్లాకేంద్రంలో మూడురోజుల పాటు నిర్వహించిన ఎబివిపి రాష్ట్ర 43వ మహాసభ సందర్భంగా చివరిరోజు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని గౌరీజీ యువ పురస్కారం అవార్డు ప్రదానం చేసి మాట్లాడారు. కార్యక్షేత్రంలో పనిచేస్తున్నంతసేపు విద్యార్థి పరిషత్ భావజాలాన్ని విద్యార్థి నాయకులలో జొప్పిస్తూ జాతి పునర్ నిర్మాణానికి పాటుపడాలన్నారు. గౌరీజీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం సామాజిక సేవలో రాణిస్తున్న 40 ఏళ్లలోపు యువతీయువకులకు రూ.50నగదు పురస్కారం, ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెబుల్ టెన్నిస్ పోటీలకు కుకునూరుపల్లి విద్యార్థుల ఎంపిక : ఎంఇవో




మాట్లాడుతున్న ఎంఈఒ సత్తయ్య

**కొండపాక, డిసెంబరు 25, ప్రభాతవార్త :** టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలకు కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఒ బి.సత్తయ్య తెలిపారు. ఈసందర భ్ంగా బుధవారం వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ, ఈనెల 23న సిద్దిపేట ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్‌లో జూనియర్ బాలుర విభాగంలో అండర్ 19లో 9వ తరగతి చదువుతున్న గౌతమ్ బంగారుపతకం, 8వ తరగతి చదువుతున్న జీషాన్, అదేవిధంగా బాలికల విభాగంలో భానుప్రియ వెండి పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. 8వ తరగతి చదువుతున్న హర్షిత్, వర్షిత కాంస్య పతకాలు సాధించినట్లు వివరించారు. ఈ నెల 27న హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు.

## గుమ్మడి వెన్నెలకు సత్కారం



తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గుమ్మడి వెన్నెలను సత్కారిస్తున్న పిన్నింటి రత్నం

**కొమురవెల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గుమ్మడి వెన్నెలను సాంస్కృతిక సారథి కవి గాయకుడు పిన్నింటి రత్నం హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం అందిస్తున్న ప్రగతి సంక్షేమపథకాలు ప్రతి పేదవారికి చేరేలా ఆట, పాట, రచనతో ప్రచారం చేయాలని త్వరలో రచయితల వర్క్‌షాపు నిర్వహిస్తామని వెన్నెలకు వివరించినట్లు తెలిపారు. సారథి కళాకారుల ఉద్యోగ భద్రత సమస్యలను సిఎం రేవంత్‌రెడినదృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన చైర్మన్ వెన్నెలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొమురవెల్లి బిజెపి బూత్ కమిటీల నియామకం

**కొమురవెల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం బిజెపి సంస్థాగత ఎన్నికల అధికారి నర్రా మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 10వ బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎక్కలదేవి వినయ్‌కుమార్, 9వ బూత్ కమిటీ అధ్యక్షులుగా స్వాములపల్లి శ్రీనివాస్‌లను ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్గోజు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి మధుయాదవ్, ఉపాధ్యక్షులు బ్రాహ్మణులపల్లి బాబు, పాశం బిక్షపతి, చిర్ర శ్రీకాంత్, పెంట దుర్వాసులు తదితరులు పాల్గొన్నారు.



నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

# ఏకశిల పార్కు వద్ద ఇచ్చిన హామీని సిఎం నెరవేర్చాలి

**కొండపాక, డిసెంబరు 25, ప్రభాతవార్త**

సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతు మమల్ని పట్టించుకొవడం లేదని విద్యాశాఖలో పనిచేసే సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 16 రోజులుగా ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయాల ఎదుట సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకొవడం లేదు. ఎన్నికల ముందు ప్రభుత్వ శాఖల్లోని ఏ శాఖ ఉద్యోగులు సమ్మెలు, ధర్నాలు చేసినా పిసిసి అధ్యక్ష హోదాలో నిరసనలు చేస్తున్న వారి వద్దకు వెళ్లి మద్దతునిస్తు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీలిచ్చాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకొంది, అంతేకాకుండా అప్పటి పిసిసి అధ్యక్షుడే ప్రస్తుతం ముఖ్యమంత్రి కావడంతో ఉద్యోగుల ముఖాల్లో ఆనందం కనిపించింది. కాని 16 రోజులుగా మండల కార్యాలయాలకు తాళాలు వేసి సమ్మె చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. విద్యాశాఖ సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, పేస్కేల్, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు కల్పించాలనే డిమాండ్లతో సమ్మె చేస్తున్న ఉద్యోగుల ఆవేదనను పట్టించుకొనేవారులేక వారు అందోళనకు గురవుతున్నారు. సమ్మె ప్రారంభంనుండి ఎమ్మార్సీ కార్యాలయాలు మూతపడి నిర్వహించాల్సిన వివిధ రకాల పనులు పెండింగ్‌లో పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం. ఇప్పటికైన సిఎం రేవంత్‌రెడ్డి వరంగల్ ఏకశిల పార్కు వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వారికి న్యాయం చేయాల్సి ఉంది.




తాళం వేసి ఉన్న ఎమ్మార్సీ కార్యాలయం

## క్రైస్తవులకు కూల్‌డ్రింక్స్, కేక్ అందజేత

**చేర్యాల, డిసెంబరు 25, ప్రభాతవార్త :**

చేర్యాల పట్టణంలో క్రిస్మస్ వేడుకలను చర్చిల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రెండవ వార్డు ఇంచార్జీ పచ్చిమడ్ల సిద్దిరాములు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపి వార్డులోని క్రైస్తవుల కుటుంబ సభ్యులకు కేక్‌తో పాటు కూల్‌డ్రింక్స్‌లను అందజేశారు.

## సృజనాత్మకతతోనే వాస్తుశిల్పులుగా రాణించగలరు



మాట్లాడుతున్న గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు

**పటాన్‌చెరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

సృజనాత్మకతతోనే వాస్తుశిల్పులుగా రాణించగలరని, విభిన్న యోచనే ఈ రంగంలో అత్యున్నతశిఖరాలను ఆధిరోహించడానికి దోహదపడుతుందని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్యాపకులు అభిప్రాయపడ్డారు. సెయింట్ ఆంథోనీ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం గీతంను సందర్శించారు. స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ బందన్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని అధ్యాపకబృందం అసిస్టెంట్ ప్రొఫెసర్లు స్నిగ్ధరాయ్, అభిషేక్‌సింగ్ సృజనాత్మక ప్రాజెక్టుల సమగ్రావలోకనాన్ని విద్యార్థులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పలు ఆకర్షణీయమైన ప్రదర్శనలను అందించి, నిర్మాణ విద్యలో గీతం వినూత్న విధానాలను ఆవిష్కరించారు. ఆతరువాత, అంథోని విద్యార్థులు ఎగ్జిబిషన్ హాల్, మెటీరియల్ మ్యూజియంలను సందర్శించారు. చివరగా సెమినార్ హాలులో ఆర్కిటెక్చర్ విద్యపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం విద్య, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడంలో గీతం నిబద్ధతను తెలియజేయడమే గాక, భవిష్యత్తులో ఆర్కిటెక్చర్ విద్యను అభ్యసించాలనుకునేవారిని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు మిశ్రా వివరించారు. తాము ప్రతివిద్యార్థి సామర్థ్యాన్ని విశ్వసిస్తామని, వారిలో ప్రతిభ, ఆకాంక్షలను పెంపొందించే వాతావరణాన్ని అందించడానికి అంకితభావంతో కృషిచేస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఆర్కిటెక్చర్ విద్యలో అగ్రగామిగా గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పాత్రను, రేపటి వాస్తుశిల్పులను రూపొందించడంలో దాని అంకితభావాన్ని కార్యక్రమం నొక్కిచెప్పింది.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి



అటల్‌బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు పొందిన మహానాయకుడు అటల్‌బిహారీ వాజపేయి జయంతివేడుకలను సంగారెడ్డి జిల్లా మహిళామోర్చా కార్యదర్శి డి.స్రవంతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఈ మహానాయకుడి పుట్టినరోజును డిసెంబర్ 25ను సుపరిపాలనాదినంగా భారతప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. అలుపెరుగని ఈరాజకీయనాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించిందని గుర్తుచేశారు. ఆ మహానాయకుడి జయంతి సందర్భంగా మొక్కను నాటడం జరుగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు నర్సిరెడ్డి, వీరారెడ్డి మైలారం, శివరెడ్డి, వీరారెడ్డి మల్లబాద్, నర్సమ్మ, నవీత మల్లబాద్, నవీత కానగడ్డ పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రికి ఘననివాళులు




మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పాయికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

భారత రత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలను రామచంద్రాపురం డివిజన్‌లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాజ్‌పాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో నాయకులు సంతోష్, గోపాల్‌రెడ్డి, యాదగిరి, మల్లేష్, ప్రవీణ్, కుమార్, సుధాకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మనుస్మృతి దహన కార్యక్రమం

**కొడంగల్ రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

కోడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో కుల నిర్మూలన పోరాట సమితి, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి దహన కార్యక్రమం చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొకట్ చంద్రన్న, కొడంగల్ తాలూకా అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు యు.రమేష్‌బాబు, కె.దస్తప్ప నాయకులు అంజయ్య, బలరాం, అంజి, మహేష్ పకీరప్ప, శ్రీనివాస్ అంబేద్కర్ సంఘాల నాయకులు అన్నారం సాయిలు వెంకటయ్య యేసు రఘు మైలారం శ్రీనివాస్ విజయ్ నర్సప్ప వెంకటయ్య లింగం సాయిలు మల్లమ్మ అంబేద్కర్ సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ సందర్భంగా చర్చిలో ప్రత్యేకప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

**కొల్చారం, డిసెంబరు 25 ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన కొల్చారం, రంగంపేటలతో పాటు మండలపరిధిలోని అన్నిగ్రామాల్లో బుధవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. క్రిస్మస్‌ని పురస్కరించుకుని ప్రార్థనమందిరాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ఉదయంనుండే ఏసు నామస్మరణతో ప్రార్థనమందిరాలు మారుమోగుతున్నాయి. ప్రార్థనమందిరాల్లో ప్రత్యేకప్రార్థనలు చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏసుజన్మదినం పురస్కరించుకుని కేక్ కట్‌చేశారు. ఏసుప్రభువు లోకకల్యాణం కోసమే జన్మించాడని పాస్టర్ దైవ సందేశం ఇచ్చారు.

## గుంతల రహదారిని సొంతనిధులతో చదును

**-డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ రమేష్‌కుమార్**




గుంతలమయంగా మారిన రహదారిని జెసిబితో చదునుచేయిస్తున్న దృశ్యం

**కొల్చారం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

కొల్చారంమండలం రంగంపేట గ్రామశివారులోని శ్రీశ్రీమదనానంద ఆశ్రమానికి వెళ్లే రహదారి గడికోట వద్ద గుంతలమయంగా మారి ఆశ్రమానికి వచ్చే భక్తులకి, పాపన్నపేటమండలం వైపు వెళ్లేవారికి ఇబ్బందికరంగా మారింది. బుధవారం ఈప్రాంత ప్రజల సౌకర్యార్థం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆదేశాలమేరకు తన సొంతనిధులతో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ అరిగె రమేష్‌కుమార్ గుంతలమయంగా మారిన రహదారిని జెసిబితో చదును చేయించడంతోపాటు అవసరమైనచోట్ల మట్టినిపోయించి రహదారికి మరమతులను చేపట్టారు. ఈసందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ శ్రీశ్రీమదనానందస్వామి ఆశ్రమంలో ఈనెల 28,29వ తేదీల్లో ఆరాధన ఉత్సవాలు జరగనున్నాయని, భక్తుల సౌకర్యార్థం రహదారికి మరమ్మతులు చేయించడం జరుగుతుందని తెలిపారు.

## దేవాలయ నిర్మాణానికి 30 సంచుల సిమెంట్ విరాళం

**నందిగామ, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

నందిగామ మండలకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణపనులకు చంద్రాయన్‌గూడ గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి కుమారుడు కరుణాకర్‌రెడ్డిలు బుధవారం గురుస్వామి శ్రీశ్రీశ్రీగిరీష్ నాయర్ సమక్షంలో రూ.10,350వేలు విలువచేసే 30సంచుల అల్ట్రాటెక్ సిమెంటును ప్రకటించారు. హరిహరపుత్రుడు అయ్యప్ప దేవాలయనిర్మాణ పనులకు తనవంతు ఉడుతాభక్తిగా సహాయం అందజేసే భాగ్యంరావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న, గురుస్వాములు బి.లక్ష్మయ్యయాదవ్, బి.సుదర్శన్‌గౌడ్, హరి జీవన్, బి.జంగయ్యగౌడ్, ఎదిరే శ్రీకాంత్, తుమ్మల నర్సింలుయాదవ్, తుప్పర రవి తదితరులున్నారు.

## ఎమ్మెల్యే గారూ... కనికరించండి

**నందిగామ, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా మాతలరాతలు మారడంలేదని పెద్దకుంటతండ, బండకుంటతండ, చిన్నకుంటతండాల గిరిజనులు బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మొరపెట్టుకున్నారు. మాతండాలలో మొత్తం 700జనాభా కలిగి, 350కి పైగా ఓట్లు కలిగి ఉన్నామని చెప్పారు. నందిగామ గ్రామపంచాయతీకి ఐదుకిలోమీటర్ల దూరంలో ఉన్న మాతండాల నుండి నందిగామకు వెళ్లాలంటే బైపాస్ జాతీయ రహదారిని, మధ్యలోరైల్వే ట్రాక్‌ను, పాత జాతీయరహదారిని దాటవలసి వస్తుందని, గ్రామపంచాయతీగా అవతరిస్తే మాతండాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కలుగుతాయని వాపోయారు. మూడుతండాలను కలిపి గ్రామపంచాయతీ చేయాలని వేడుకుంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కోర్ర శ్రీనునాయక్, గోపాల్‌నాయక్, లింగం, గోబా, శంకర్, గోవింద్, సోమ్లా, సామ్య, పిరియ, సిద్దు, వినేష్, రాజు, గోపి, నరేష్, వి.పిరియ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం

**యాచారం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

కేంద్రమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యాచారం మండలకేంద్రంలోని సాగర్ రహదారిపై దిష్టిబొమ్మ దగ్ధంచేసి అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. యాచారం మండలపరిధిలోని వివిధగ్రామాల నుండి మాల కులస్థులు మాల ఐక్యవేదిక కన్వీనర్ లక్కమల్ల మారయ్య, అనుమండ్ల కృష్ణ, గాలెంక రాములు, ఈగల రాములు, డా.చిక్కుడు గుండాలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, యాచారం మండలం మాల ఐక్యవేదిక నూతనకమిటీని ఎన్నుకున్నారు. మండలకమిటీ అధ్యక్షులు మండలి గోపాల్, కార్యదర్శి కృష్ణ, మండల కమిటీసభ్యులుగా పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, భూపతి సువర్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ, నాగటి లక్ష్మణ్, జైభీం యూత్ అధ్యక్షులు మరాఠి వివేక్ పాల్గొన్నారు.

## సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంది : శ్రీనివాస్

**కేశంపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సేవచేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని, మాజీప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిజయంతి సందర్భంగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు బిజెవైఎం మండలాధ్యక్షుడు పాలాది శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా కేశంపేట మండలపరిధిలోని కొత్తపేట గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈశిబిరంలో ఉచితంగా బిపి, షుగర్, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులు తదితర సమస్యలు ఉన్నవారికి పరీక్షలు చేయించడం జరిగిందని, ఉచితంగా మందులు ఇచ్చామని శ్రీనివాస్ తెలిపారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** నేడు, రేపు(గురు, శుక్రవారం) హుస్నాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని హుస్నాబాద్‌టౌన్, పందిల్ల, ధర్మారం, రామవరం, గౌరవెల్లి, గండిపల్లి, అక్కన్నపేట, తోటపల్లి, పోతారం, కట్కూర్, మీర్జాపూర్ విద్యుత్ త్రీ ఫేజ్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని డిఈ రావుల కృష్ణయ్య, ఏడిఈ ఉపేందర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సహకరించాలని విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## పేదలకు వరం సిఎంఆర్‌ఎఫ్ : దేవి రవీందర్

**కొండపాక, డిసెంబరు 25, ప్రభాతవార్త :** పేదలను ఆర్థికంగా అందుకోవడంలో సిఎంఆర్‌ఎఫ్ ఎంతో సహయపడుతుందని మాజీ ఎంపిటీసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. లకుడారంలో ఆయన సిఎంసహాయనిధి చెక్కులను తపస్‌పల్లి గ్రామానికి చెందిన కంకనాల రామస్వామికి రూ॥ 24 వేల, అనంతం నగేష్‌కు రూ॥ 10 వేల, తిప్పారం గ్రామానికి చెందిన మల్లయ్యకు రూ॥ 12వేల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పోరేట్ అసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్న వారిని ఆర్థికంగా అదుకోడంతో సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలపారు. నిరుపేదలను అదుకుంటున్న ప్రభుత్వనికి అయన కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంభానికి ఆర్థిక సహాయం అందజేత

**కొండపాక, డిసెంబరు 25, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన జంజిరపు దుర్గయ్య వారంరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డితో కలిసి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥ 10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుర్గయ్య మృతి చెందడం బాధకరమన్నారు. మృతుని కుటుంభానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడు వడ్డకొండ రవీందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు జంజిరపు నర్సింలు, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను, చందు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అస్తవ్యస్తం

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**



సిఎం సహాయ నిధి చెక్కును అందిస్తున్న హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో 143 మందికి రూ.31 లక్షల 67 వేల సిఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందించారు. అలాగే రూ.2 లక్షల ఎల్‌ఓసిని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో అప్పటి సిఎం కెసిఆర్ ప్రజా ఆరోగ్యానికి పద్దె పీట వేశారని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోవడం లేదన్నారు. కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు బంద్ చేశారని తెలిపారు.అలాగే నంగునూర్ మండల కేంద్రానికి చెందిన మోతె రాజు మృతిచెందగా అటో కో-అపరేట్ సొసైటీనుంచి రూ.2 లక్షల బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. కాగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో బాధిత కుటుంబీకులను ఆయన పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే...**

**చిన్నకోడూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన మండల మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్ సోదరుని కుమారుని వివాహం కాగా బుధవారం నూతన వధూ వరులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆశీర్వదించారు. అలాగే సిద్దిపేట పట్టణ విద్యార్థి నాయకుడు రాగారం రాము ఇటీవల వివాహం చేసుకోగా నూతన వధూ వరులను హరీష్‌రావు ఆశ్వీరించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కూర మాణిక్యరెడ్డి, కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, అబ్బిరెడ్డి, కొండం రవీందర్‌రెడ్డి, బొడిగె సదానందంగౌడ్, కాల్వ ఎల్లయ్య, కిసర పాపయ్య తదితరులు ఉన్నారు.

## పేద వధువుకు పుస్తెలు, మెట్టెలు, ఆర్థిక సహాయం అందజేత

**కొమురవెల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గౌరాయిపల్లి గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలు శ్రీలత వివాహ నిమిత్తం బుధవారం బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి పుస్తెమట్టెలతోపాటు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు చల్ల నరసింహారెడ్డి, ఎర్రుల మహేష్, వెంకట్, యువకులు ఎం.డి.భాషజానీ, కిషన్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న కరాటే పాషా



డాక్టరేట్ అవార్డును అందుకుంటున్న పాషా

**చేర్యాల, డిసెంబరు 25, ప్రభాతవార్త :**

సిద్దిపేటజిల్లా చేర్యాలపట్టణానికి చెందిన ఎమె మ్‌స్ పాషా ప్రభుత్వ ఉపాధ్యా యుడు డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ఈనెల 24న ఐకానిక్ పీస్ ఆవార్డు, కౌన్సిల్, ఇమేర్జింగ్ అచీవర్స్ అవార్డు కౌన్సిల్, న్యూఢిల్లీ ఆధ్వర్యం లో న్యూఢిల్లీలోని కాన్సిట్యూషన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు.

పాషా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ, గత 36 సంవత్సరాలుగా సుమారు 70వేల మంది విద్యార్థినీవిద్యార్థులకు ఉచితంగా కరాటే నేర్పిస్తూ, 150కు పైగా ఉచితకరాటే శిక్షణశిబిరాలు నిర్వహించి, 250మందిని జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఛాంపియన్లుగా తయారు చేసినందుకు ఢిల్లీకౌన్సిల్ గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. తన ఇన్నేండ్ల కృషిని గుర్తించి ఈ అవార్డును అందించడం ఎంతో సంతోషంగా ఉందని పాషా తెలిపారు. అలాగే ఎమె మ్‌స్ పాషా పలువురు అభినందించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ అన్నోజిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం 2025 క్యాలేండర్‌ను బుధవారం ఆవిష్కరణ చేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి రమేశ్ అధ్యక్షతన క్యాలేండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సం ఘం అధ్యక్షుడు మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత కొరకు సంఘ సభ్యులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి దర్న బోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆవాల కార్తీక్, చెంచల వెంక టేశ్, సంయుక్త కార్యదర్శులు నల్లవల్లి ఆనంద్, డి. ఆనంద్‌లు, సలహాదారులు జావాజీ బిక్షపతి, పసులాది కుమార్, నల్లవెల్లి శేఖర్, ఎన్. గణపతి, కార్యవర్గ సభ్యులు దర్నబోయిన రాజశేఖర్, కీర్తీ రమేశ్, డి.మహాలింగం, గుమ్మడి వినోద్, గువ్వ రాజు, ఉడుత సుధాకర్, నల్లవెల్లి మురళి, నక్కలగంటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి



వాజ్‌పేయికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



పెద్దశంకరంపేటలో వేడుకలు

**అమీన్‌పూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
భారత మాజీప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఎంతో సాహసోపేతమైనవని బిజెపి రాష్ట్రనాయకులు అంజిరెడ్డి తెలిపారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడలో బిజెపి అమీన్‌పూర్ మండలాధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో అటల్‌బిహారీ వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి బిజెపి రాష్ట్రనాయకులు అంజిరెడ్డి మాట్లాడుతూ.. కార్గిల్ యుద్ధసమయంలో వాజ్‌పేయీ ఎంతో ధైర్యంతో సాహసమైన నిర్ణయాలు తీసుకోవడంవల్ల ఈరోజు భారతీయులందరూ ప్రశాంతంగా సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈర్ల రాజుముదిరాజ్ మాట్లాడుతూ, దివంగత మాజీప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ ఎన్నో చారిత్రకమైన నిర్ణయాలు తీసుకుంటూ, మరో ప్రక్కన భారతీయ జనతా పార్టీ కొరకు ఎంతో కష్టపడి పార్టీని నిలబెట్టిన ఘనత అటల్‌బిహారీ వాజ్‌పేయీకే దక్కుతుందని తెలిపారు.

కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్య క్షులు పుణ్యాలశ్రీనివాస్‌రెడ్డి, ఏర్పులశ్రీహరి, బిజెపి మండల ప్రధానకార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల సెక్రెటరీ నలగోని రాజ్‌కుమార్‌గౌడ్, అమీన్‌పూర్ బిజెపి మండల యువమోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, బిజెపి మహిళామోర్చా మండలాధ్యక్షురాలు అనూష, బిసిమోర్చా మండల అధ్యక్షులు పన్యాల కృష్ణాగౌడ్, బిజెపి ఎస్సీమోర్చా మండలాధ్యక్షులు కట్ట గణేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వాజ్‌పేయీ సేవలు చిరస్మరణీయం**
**-మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్**

**పెద్దశంకరంపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
బుధవారం పెద్దశంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయీ శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండలప్రధాన కార్యదర్శులు, నాయకులు శ్రావణ్‌కుమార్, మంగళి కృష్ణ, బొగుడాల కృష్ణ, ఆంజనేయులు, వెంకటేశం, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ పుష్పనగేష్



క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయాచర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో కొనసాగిన క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ బూరుగడ్డం పుష్పనగేష్ పాల్గొని కేక్‌ను కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కార్పొరేటర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి



ఎల్ఐజి కాలనీ ఫేట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
ఎల్ఐజి కాలనీలోని ఫేట్ టెంపుల్ చర్చిలో పాస్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ వేడుకలకు కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలకు హాజరైన కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డిని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.

## ఝరాసంగంలో క్రికెట్ టోర్నమెంట్

**ఝరాసంగం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
ఈ నెల 29 నుంచి మండల కేంద్రమైన ఝరాసంగంలో ప్రారంభమయ్యే హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో తలపడేందుకు 2100 రూపాయల ఎంట్రీఫీజును ఈనెల 28వ తేదీలోపే చెల్లించాలని టోర్నమెంట్ నిర్వహకులు తెలిపారు. టౌర్నమెంట్ స్పాన్సర్‌లుగా కమాల్ పల్లికి చెందిన విజయ్‌పాటిల్, ఈశ్వర్‌పాటిల్ వ్యవహరిస్తున్నారన్నారు. టోర్నమెంట్ విజేతజట్టుకు 50వేల నగదుతోపాటు ట్రోఫీ, రన్నర్ జట్టుకు 25వేల రూపాయల నగదుతోపాటు ట్రోఫీ, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన క్రీడాకారుడికి 2వేల నగదుతోపాటు ట్రోఫిని అందచేయడం జరుగుతుందన్నారు. టెన్నిస్ బాల్‌తో 8ఓవర్లతో కొనసాగే క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు డ్రెస్‌కోడ్‌ను పాటించాల్సి ఉంటుందని నిర్వాహకులు ఎం సద్దాం, యండి మతీన్, మహబూబ్ జానీ, షేక్ సాజొద్దీన్, జావిద్ ఎస్‌కె ఇసామ్ బుట్టో, చిరు శ్రీకాంత్, మురళి చిన్న అశోక్‌లు తెలిపారు.

## మండలంలో ఘనంగా క్రిస్మిస్ వేడుకలు



గూడూర్ చర్చిలో క్రిస్మిస్ కేక్‌ను కట్‌చేస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం క్రిస్మిస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అందంగా అలంకరించిన చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గూడూర్‌లో జరిగిన వేడుకల్లో డిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు



నిరసన వ్యక్తంచేస్తున్న రాళ్లకత్వ గ్రామస్థులు

**జిన్నారం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామశివారులో సర్వేనెంబర్ 286 అసైన్డ్ భూమిలో బ్యాటరీ రీసైకిలింగ్ కెమికల్ పరిశ్రమ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. సంబంధిత ప్రభుత్వశాఖ నుండి పరిశ్రమను తొలగించుటకు ఉత్తర్వులు జారీచేసినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ పరిశ్రమనిర్మాణం పనులు కొనసాగిస్తున్నందున, రాళ్లకత్వ గ్రామప్రజలు పరిశ్రమ యాజమాన్యంపై తగుచర్యలు తీసుకొని పరిశ్రమలను ఎత్తివేయాలని జిన్నారం మండల తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు స్వాగతంపలికిన మాలసంఘం నాయకులు



చెన్నూర్ ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మాల సంఘం నాయకులు

**కంది, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కందిలో గ్రామశివారులోని కింగ్స్ దాబా-2 వద్ద చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మండలకేంద్రమైన కంది గ్రామానికి చెందిన మాలసంఘం నాయకులు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మల్లేపల్లి నుంచి హైద్రాబాద్‌కు వెళుతున్న తరుణంలో కింగ్స్ దాబా వద్ద మాలసంఘం నాయకులు మల్లేష్, సంజీవ, పవన్, శివకుమర్, సంగారెడ్డి జిల్లా మాల సంఘ నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

## ఊరూరా ఘనంగా ఏసయ్య పండగ



పుల్‌కల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మహిళలు

**పుల్‌కల్/చౌటకూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
ఉమ్మడిపుల్‌కల్ మండలంలోని ఆయాగ్రామాల్లో బుధవారం క్రిస్మస్‌పండగను సంబరంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ఏసుసిలువను వీధులవెంట ఊరేగించారు. మెర్రీ మెర్రీ క్రిస్మస్ హ్యాపీ క్రిస్మస్ అంటూ వీధులగుండా చిన్నారులు, పెద్దలు ఊరేగింపుగా తిరిగాడారు. చౌటకూరు మండలకేంద్రంలో ఉదయం 4.30గంటలకు ప్రారంభమయిన క్రిస్మిస్‌వేడుకలు క్రైస్తవులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి పండగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలపరిధిలోని శివంపేట, సుల్తాన్‌పూర్ కోర్పోల్, సారాపల్లి, పోచంపల్లి, బద్రిగూడెంతో పాటు ఆయాగ్రామాల్లో పండగను ఘనంగా జరుపుకున్నారు.

## కందిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కాశీపూర్‌లో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

**కంది, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన కందితోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో బుధవారం క్రిస్మస్‌వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చర్చిలో క్రిస్మస్ కేక్‌లను కట్‌చేసి ప్రత్యేకప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కుమార్, నాగరాజు, సుదర్శన్, రత్నయ్య, తిమోతి, ప్రభు, భాస్కర్, వెంకంట్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



సిర్గాపూర్‌లో క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

**సిర్గాపూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చర్చిలో క్రిస్మస్ కేక్‌లను కట్ చేసి పండగ శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సిర్గాపూర్ చర్చి నుంచి గ్రామంలోని పురవీధుల గుండా ఏసుక్రీస్తును స్మరిస్తూ ఊరేగింపు నిర్వహించారు. క్రైస్తవ పాస్టర్లు క్రైస్తవులకు పండగ విశేషాలను వివరించారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే, మాజీమంత్రి



అల్లీపూర్ మెథడిస్ట్ చర్చిలో క్రిస్మస్‌వేడుకల్లో ఎమ్మెల్యే, మాజీమంత్రి

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
క్రిస్మస్‌వేడుకలను పట్టణంలోని అల్లిపూర్ మెథడిస్ట్ సెంటర్‌చర్చిలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు బోధించిన బోధనలను చర్చి పాస్టర్‌లు వివరించారు. చర్చిలో కేక్ కట్ చేసి నోటిని తీపి చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో డిఎస్ జాన్ వెస్లీ, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నాయకులు, పాస్టర్లు, క్రైస్తవ సోదరీ సోదరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో బిఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు



పాస్టర్‌లు, చిన్నారులతో బిఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల కేంద్రంలోని చర్చిలలో క్రిస్మస్ పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాస్టర్‌లు దినకర్, మాథ్యూ కుట్టిలతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గుమ్మడిదల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని చర్చిలలో క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచి మొగులయ్య, యువనాయకులు పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులుయాదవ్, చంద్రారెడ్డి, బండాల భాస్కర్, బక్క సత్యనారాయణ, శ్రీనాథ్‌యాదవ్, సాయియాదవ్, మురళియాదవ్, అరవింద్‌రెడ్డి, టింకూయాదవ్, కిరణ్‌ముదిరాజ్, ఉపేందర్ రెడ్డి, యాదగిరి, వినోద్, వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## మనూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్

**మనూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చర్చిలో కేక్‌ను కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మనూర్‌లోని సిన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ పాల్గొని క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి నోటిని తీపి చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు ప్రకాశ్, నారాయణఖేడ్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి, మాజీ ఎంపిటిసి సభ్యులు వీందర్, నాయకులు రాజు, రహిమాన్, పండరి చారి, సాయి, దిగద్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# నో డిటెన్షన్ విధానం రద్దుతో డ్రాప్‌అవుట్స్ పెరుగుతాయి

-పేదలకు విద్య దూరమవుతుంది
-బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్య
-టిఎస్‌యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి

**మెదక్‌మున్సిపాలిటీ, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు 5,8వ తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలు జరిగితే ప్రభుత్వ విద్యాసంస్థల్లో డ్రాప్‌అవుట్స్ పెరుగుతారని, పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం ఉంటుందని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావా రవి ఆందోళన వ్యక్తంచేశారు. బుధవారం మెదక్ పట్టణంలోని టిఎన్జీవో భవన్‌లో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా 5వ మహాసభ జరిగింది. ఈసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావా రవి మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం 6 నుండి 14సంవత్సరాల వయసు వరకు బాలబాలికలకు ఉచిత నిర్బంధవిద్యను అందించాల్సి ఉంటుందని, 8వతరగతి వరకు ఏ ఒక్క విద్యార్థినీ ఫెయిల్ లేదా నిలుపుదల చేయకూడదని అన్నారు. కానీ కేంద్రప్రభుత్వం జాతీయ విద్యావిధానం పేరుతో విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ నో డిటెన్షన్ విధానాన్ని రద్దుచేసినట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్రకోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా 317జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సమగ్రశిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని, సిపిఎస్, యుపిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్‌విధానాన్ని అమలు చేయాలని, అదేవిధంగా ఈ నెల 28,29,30వ తేదీలలో నల్గొండలో జరిగే రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మెదక్‌జిల్లా నూతనకమిటీని రాబోయే రెండు సంవత్సరాలకు(2025-2026)ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. టిఎస్‌యుటిఎఫ్ మెదక్‌జిల్లా కార్యవర్గం..జిల్లా అధ్యక్షులుగా కె.పద్మారావు, ఉపాధ్యక్షులుగా సిహెచ్. రవీందర్‌రెడ్డి, ఎం.కవిత, ప్రధానకార్యదర్శిగా జి.శ్రీనివాసరావు, కోశాధికారిగా కె.అజయ్‌కుమార్, జిల్లాకార్యదర్శులుగా ఎం.సుధాకర్, పి.నగేష్, కె.రవి, ఎస్‌కె. నాగుల్‌మీరా, సిహెచ్.యేసయ్య, ఎ.అశోక్, ఎన్.శేఖర్, కనకరాజు, మధులత, మంజులను ఎన్నుకున్నారు. జిల్లా ఆడిట్‌కమిటీ కన్వీనర్‌గా ఎస్.రమేష్ రాజు, సభ్యులుగా ఎన్.శ్రీనివాస్, ఎ.పోచయ్య, వి.వెంకటస్వామి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా బి.భూషణం, ఎండి.షాకిర్ అలీ, జిల్లా క్రీడా కన్వీనర్‌గా డి.శీతల్‌సింగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షులు కె.పద్మారావు తెలిపారు.

## సాయిబాబా మందిరంలో వార్షికోత్సవ వేడుకలు

**రామాయంపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలకేంద్రంలోని శ్రీషిరిడిసాయిబాబా దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 19వ వార్షికోత్సవం పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీషిరిడిసాయిబాబా పాలకమండలి అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి ఎనిశెట్టి అశోక్‌గుప్తా, సభ్యులు తోట శ్రీధర్‌గుప్తా, తోట వెంకటిగుప్తా, ఎనిశెట్టి గౌరిశంకర్‌గుప్తా, కందుకూరి శ్రీనివాస్‌గుప్తా, చొల్లేటి దయాకర్‌రావు, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, మాసుల నాగరాజు, మధుసూదన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డిసిసి ప్రధాన కార్యదర్శి

**నిజాంపేట్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బాచేపల్లిలో బుధవారం జనార్ధన్‌రెడ్డి కుమారుడి వివాహం వేడుకల్లో డిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ మాజీచైర్మన్ దుర్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు యేసురెడ్డి, యూత్‌కాంగ్రెస్ అసెంబ్లీ మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు అర్జున్, నాయకులు సంగ్రామ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాసామగ్రి బహూకరణ

**చిన్నశంకరంపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మొదటి బంజారా ఎంసి స్వామినాయక్ జన్మదినం సందర్భంగా మండలపరిధి ఖాజాపూర్‌లో యువకులకు క్రీడాసామగ్రిని సానీక్ష ఫౌండేషన్ చైర్మన్ డా.శివనాయక్ పంపిణీచేశారు. కలాం ఫ్రీ ట్యూషన్ సెంటర్ యువకులకు స్వామినాయక్ స్వచ్ఛంధసంస్థ సహకారంతో సానీక్ష ఫౌండేషన్‌చైర్మన్ శివ నోటుపుస్తకాలు, క్యారం, చెస్, స్కిప్పింగ్ తాడులను అందించారు. కార్యక్రమంలో న్యాయవాది రమేష్, స్వరూప, చరణ్, వరుణ్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండలపరిధి చెన్నాయిపల్లి గ్రామానికిచెందిన గురుపాదం ఇటీవల చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబానికి రూ.5000వేల ఆర్థిక సహాయాన్ని పంపగా గ్రామ బిఆర్‌ఎస్ పార్టీనాయకులు బుధవారం కుటుంబసభ్యులకు అందించారు. వారి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మాజీమంత్రి



కొల్లూరులో క్రిస్మస్ వేడుకల్లో మాజీమంత్రి చంద్రశేఖర్

**ఝరాసంగం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం క్రిస్మస్‌వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కొల్లూరు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేకప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, మాజీ జడ్పీటిసి సభ్యులు నరేష్, నాయకులు ఖాజా మియా, మొయిజ్, ఇనాయత్, వేణుగోపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, విష్ణు శివరాజ్, పాస్టర్ మొగులప్ప, నందు, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లోకరక్షకుడు యేసుక్రీస్తు

**నర్సాపూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
లోకరక్షకుడైన ఏసుక్రీస్తు ప్రతి ఒక్కరికి ప్రేమను పంచుతాడని లోగోస్ గాస్పల్ మినిస్ట్రీస్ చర్చ్ నిర్వాహకులు హనోక్ కృష్ణ హెప్సిబా రేణుక అన్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం నర్సాపూర్ మండలపరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలోగల లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చ్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఏసుప్రభు పుట్టిన పాకను చూసి భక్తులు సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ప్రభు గౌడ్, యాదయ్య, లాజర్, గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు.

## హత్నూర మండలంలో క్రిస్మస్ వేడుకలు

**హత్నూర, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
హత్నూరమండలంలో క్రిస్మస్‌వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. హత్నూరమండలంలోని కాసాల, కొన్యాల, లింగాపూర్, హత్నూర, దౌల్తాబాద్, దౌలాపూర్, ముచ్చర్ల, రెడ్డిపాలెం, తదితర గ్రామాలలో భక్తిశ్రద్ధల మధ్య క్రిస్మస్‌వేడుకలను క్రైస్తవసోదరులు ఘనంగా జరుపుకున్నారు. కాసాలగ్రామంలో జరిగిన వేడుకల్లో రేవరెండ్ బి.కాంతారావు గురులు, వాక్యోపదేశం అందజేశారు. ఉదయాన్నే ఊరేగింపు కార్యక్రమం అనంతరం చర్చిల్లో గురువులచే దైవారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు నూతనవస్త్రాలు ధరించి సంప్రదాయపద్ధతిలో చర్చికి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్త్రారేట్ కమిటీ మెంబర్లు పాముల భాస్కర్, నాయికోటి ప్రభాకర్, పాముల స్వామియేల్, సాకలి సుభాష్, పాముల సాగర్, సంఘపెద్దలు సంజీవరావు రొడ్డే లక్ష్మయ్య అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు. హత్నూరలోని హెబ్రోన్ మందిరంలో ప్రభువైన యేసుక్రీస్తు జన్మదినవేడుకలు ఘనంగా జరిగాయి, కార్యక్రమంలో దైవ సేవకులు రత్నం, సంఘపెద్దలు మైసగల్ల దుర్గయ్య, మైసాగల్ల బుచేంద్ర, నల్లోల్ల రాందాస్, నల్లోల్ల ప్రభు, మైసగల్ల గంగరములు, రామారావు, మైసగాళ్ళ ప్రిన్స్, కాసాల చంద్రశేఖర్, సంగస్తులు గ్రామ పెద్దలు పాల్గొని ఘనంగా ఉత్సవాలు జరిపారు, దైవ సేవకులు రత్నం, యేసుక్రీస్తు ప్రభువు జన్మపరమార్థాన్ని వర్ణించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చౌటకూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మంగవారం అర్థరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన గంగోజిపేట గ్రామశివారులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... హరీష్‌కుమార్ (23) మంగళవారం అర్థరాత్రి తనకు చెందిన ఎఫ్‌జడ్ బైక్ (టిఎస్15ఈఏం0766)పై పుల్‌కల్ నుంచి శివంపేటకు వెళుతున్న క్రమంలో గంగోజిపేట గ్రామశివారులో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను గుద్దుకుని తీవ్రగాయాలకు గురయ్యాడన్నారు. క్షతగాత్రుడిని 108వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ బుధవారం మృతి చెందాడన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**పుల్‌కల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మద్యానికి బానిసైన వ్యక్తి మద్యం సేవించేందుకు భార్య డబ్బులు ఇవ్వకపోవడంతో మనస్తాపానికి గురై పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బస్వాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... బస్వాపూర్ గ్రామానికి చెందిన యేసు(36) మద్యానికి బానిసైనాడు. మంగళవారం మద్యం సేవించేందుకు మృతుడి భార్య పుట్టి సుమలత డబ్బులు ఇవ్వకపోవడంతో యేసు గ్రామశివారులోని దుర్గమ్మ ఆలయంవద్ద పురుగులమందు సేవించాడన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చికిత్సకొరకు యేసును సంగారెడ్డిలోని ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ బుధవారం చనిపోయాడన్నారు. దేవుని మల్లేశం ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.